# ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం

## అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేయండి



గౌతంనగర్‌లో జరిగిన మహిళా సమావేశంలో మాట్లాడుతున్న మర్రి మమతా రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 9: మహిళా భద్రతకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ గోపాల్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మమతా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుకు చేరే విధం గా కృషి చేస్తామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని, మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌ను గెలిపించండి..సమస్యలు లేకుండా చేస్తా



నామినేషన్ వేసిన మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు, నాయకులు

నేరేడ్‌మెట్, నవంబర్ 9: బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే మల్కాజిగిరి నియోజవర్గంలో సమస్యలు లేకుండా చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం గౌతంనగర్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్లతో పాటు సీనియర్ నా యకులు, కార్యకర్తలు మల్కాజిగిరిలో నామినేషన్ వేసినందుకుగాను అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

## బీఆర్‌ఎస్ వస్తేనే అభివృద్ధి, సంక్షేమం



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత

నేరేడ్‌మెట్, నవంబర్ 9: బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రాష్ట్రమంతా అభివృద్ధి జరుగుతుందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. గురువారం గౌతంనగర్‌లో ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించి.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని అన్నారు.




ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరేడ్‌మెట్‌లో కాలనీ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్‌ఎస్ నేత రంపె చంద్రమౌళి



## నామినేషన్‌కు బయలుదేరిన మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం తన సతీమణి మమతారెడ్డితో కలిసి మర్రి రాజశేఖర్‌రెడ్డి నామినేషన్ వేయడానికి బయలుదేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటువేసి.. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచు తానని హామీ ఇచ్చారు.

*– నేరేడ్‌మెట్, నవంబర్ 9*

## మల్కాజిగిరికి 13 నామినేషన్‌లు

మల్కాజిగిరి, నవంబర్ 9: మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికలకు గురువారం 13 నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల అధికారి రవికిరణ్ తెలిపారు. గురువారం బీఆర్‌ఎస్ నుంచి మర్రి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి మైనంపల్లి, ప్రజా వెలుగు నుంచి రమేశ్, బీజేపీ నుంచి దండగుల వెంకటేశ్, రిపబికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అత్తవాలే) నుంచి సాగరం శ్రీధర్, ఇండిపెండెంట్‌లుగా మైనంపల్లి వాణి, మాలోటు శంకర్, రామశెట్టి రామకృష్ణ(బీజేపీ), పిట్ల మోహన్ రాజ్, తదితరులు నామినేషన్‌లు వేశారు. ఈ సం దర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ..నామినేషన్లు వేయడానికి వస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. నామినేషన్ వేస్తున్న వారి ప్రక్రియను సీసీ కెమెరా, వీడియో రికార్డు చేస్తున్నామని అన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా మచ్చబొల్లారంలో జరిగిన సమావేశంలో వృద్ధులకు అండగా ఉంటాని హామీ ఇస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మౌలాలి డివిజన్, కాలనీ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

# ఆశీర్వదించి.. గెలిపించండి

### మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మచ్చ బొల్లారం, వెంకటాపురం, గౌతంనగర్, అల్వాల్ డివిజన్‌లలో ఆయన పార్టీ నేతలతో కలిసి పాదయాత్ర చేస్తూ.. కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి ఆయన.. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచారంలో సమస్యలు గుర్తిస్తున్నామని, తాను ఎమ్మెల్యేగా గెలువగానే వీటన్నింటిని పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, శ్మాశానవాటికలు, నాలాలను పరిశీలిస్తున్నామని అన్నారు. ఎన్నికల తర్వాత ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్లు సునీతారాము యాదవ్, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నేతలు బద్దం పరశురాంరెడ్డి, అమీనుద్దీన్, కృష్ణగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో ప్రచారం సందర్భంగా స్థానికులతో అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, నేతలు




అల్వాల్ డివిజన్ కార్యాలయంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



మల్కాజిగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత అనిల్‌కిశోర్, నాయకులు



వినాయకనగర్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోను పంచుతూ ప్రచారం చేస్తున్న సురేశ్